పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# తప్పిపోయిన కుమారుడు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



దేవుని క్షమాపణను యేసు
ప్రజలకు ఎక్కువగా బోధించాడు.
కాని యూదా మతనాయకులకు
యేసు పాపులతో స్నేహం
చేయడం నచ్చలేదు. ఒక పాపి తన
పాపముల విషయమై
పశ్చాత్తాపపడినప్పుడు వారి
విషయమై దేవునికి ఎంతో
సంతోషము కలుగుతుంది అని
చెప్పుటకు యేసు వారికి మూడు
ఉపమానములను బోధించాడు.

అందులో
మొదటిది- ఒకడు
నూరు గొఱ్ఱెలను
కలిగియున్నాడు.

ఒక గొఱ్ఱె తప్పిపోయింది.
అప్పుడు అతడు తొంబది
తొమ్మిది గొఱ్ఱెలను వదలి
ఆ ఒక్క గొఱ్ఱె కోసం
వెదికాడు.





తప్పిపోయిన ఆ ఒక్క గొఱ్ఱె దొరికేంతవరకు అతను దానిని వెదకుతూనే ఉన్నాడు. అది దొరికినపుడు సంతోషంతో దానిని తన భుజములపై మోసికొని తన స్నేహితులతో "సంతోషించుడి, తప్పిపోయిన నా గొఱ్ఱె దొరికినది" అని వారితో అన్నాడు.

ఒక పాపి మారుమనస్సు
పొందినపుడు పరలోకములో
గొప్ప సంతోషము
కలుగుతుందని యేసు
వారికి చెప్పాడు.
మారుమనస్సు
పొందడం అంటే
పాపముల విషయమై
పశ్చాత్తాపపడడం.





యేసు వారికి పది నాణెములు
కలిగి ఒక నాణెమును
పోగొట్టుకున్న స్త్రీ ఉపమానమును
చెప్పాడు. బహుశా అది ఆమె
జీవితకాలం పొదుపుచేసిన
సంపాదించుకొన్న సొమ్ము
అయిఉండవచ్చు. ఆమె ఒక
నాణెమును పోగొట్టుకుంది.

ఆమె ఇల్లంతటిని ఊడ్చి, ఆ నాణెము కోసం
ఇల్లంతా వెదికింది.



ఆమె పోగొట్టుకున్న నాణెము ఆమెకు దొరికింది.
అప్పుడు ఆమె సంతోషంతో ఆ సంగతిని తన
స్నేహితులతో చెప్పింది.





"ఒక పాపి మారుమనస్సు పొందునపుడు పరలోకములో దూతలు దేవుడు ఎంతో సంతోషిస్తారు."

మూడవదిగా యేసు తప్పిపోయిన కుమారుని ఉపమానమును వారికి బోధించాడు.



ఒక కుమారుడు తన తండ్రి దగ్గర ఆస్తిని తీసుకొని దూరదేశమునకు వెళ్ళి ధనమంతటినీ వ్యర్థము చేశాడు. తన దగ్గర ఉన్న డబ్బులు అయిపోయాయి. ఇది చాలదన్నట్లు అక్కడ భయంకరమైన కరవు వచ్చింది. ఇప్పుడు అతను ఆకలితో అలమటిస్తున్నాడు.



అతడు ఒక పందుల వాడి వద్ద పనివాడిగా చేరి పందుల పొట్టుతో తన కడుపును నింపుకోవాలనుకున్నాడు, కాని పందులు వాడిని పొట్టును తిననివ్వలేదు. అప్పుడు వాడికి బుద్ధివచ్చి "నేను నా తండ్రి యింటికి తిరిగి వెళ్తాను. అక్కడ పని వారికి కూడా మంచి భోజనం దొరుకుతుంది" అని అనుకున్నాడు.





అతడు తనలో తాను "నేను నా
తండ్రి యింటికి వెళ్ళి నా తండ్రితో
నేను నీకు విరోధముగా పాపము
చేశాను. నీ కుమారుడినని
అనిపించుకొనుటకు నేను
యోగ్యుడను కాను, బహుశా
నాతండ్రి తన పనివారిలో ఒకనిగా
నన్ను చేర్చుకొంటాడేమో" అని
అనుకున్నాడు.

వాడు ఇంకనూ దూరముగా ఉండగానే తండ్రి పరుగున వెళ్ళి వాడిని ముద్దుపెట్టుకొని, హత్తుకొని తిరిగివచ్చిన తన కుమారుని విషయమై ఎంతో సంతోషించాడు.





"తండ్రీ, నేను నీకు
విరోధముగా పాపము చేశాను,
నీ కుమారుడిననిపించుకొనుటకు
నేను యోగ్యుడను కాను" అని
చెప్పబోతుండగా తండ్రి అతనిని
వారించి, క్రొత్తబట్టలను క్రొత్త
చెప్పులను తొడిగించి, అతని చేతికి
ఉంగరమును పెట్టి కుమారునికోసం
గొప్ప విందు చేయించాడు.

తప్పిపోయిన తన కుమారుడు దొరికినందుకు ఆ తండ్రి ఎంతో
సంతోషించాడు. అలాగే పాపులు తమ పాపములను విడిచి పరలోకపు
తండ్రివద్దకు వస్తే ఆయన ఎంతో
సంతోషిస్తాడని యేసు
వారికి బోధించాడు.



తప్పిపోయిన కుమారుడు

ఈ కథను మనము బైబిలులో

లూకా 18వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.